COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
**తేదీ : డిసెంబర్ 26, 2016.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ప్రకాశం జిల్లా పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ హక్కును కాపాడాలని కోరుతూ...**

**ఆర్యా!**

ప్రకాశం జిల్లా, పామూరు మండలం తూర్పుకోడిగుడ్లపాడు గ్రామ ప్రెసిడెంట్‌గా రిజర్వేషన్లు ఫలితంగా దళితుడైన తాతపూడి భూషణం ఎన్నికయ్యాడు. ఆ గ్రామ అగ్రకుల పెత్తందారు కనిగిరి మార్కెట్‌యార్డు ఛైర్మన్ దారపునేని చంద్రశేఖరరావు మరియు పంచాయతీ కార్యదర్శి షేక్ ఛాంద్ భాషాలు కలిసి దళిత సర్పంచ్‌ను విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నారు. ఇప్పటివరకు చెక్‌బుక్స్, రికార్డులు అప్పగించలేదు. పైగా అగ్రకులానికి చెందిన ఉప సర్పంచ్‌ను సర్పంచ్‌గా వ్యవహరించడానికి అవకాశం ఇచ్చారు. సర్పంచ్‌ను కులం పేరుతో దూషించడం, బెదిరింపులకు పాల్పడడం నిత్యం జరుగుతూనే వుంది. సర్పంచ్ ఫిర్యాదులో రికార్డులను అప్పగించమని జిల్లా డిఆర్‌ఓ ఆదేశాలు జారీ చేసినా పంచాయతీ కార్యదర్శి ఇప్పటికీ వరకు దానిని అమలు చేయడం లేదు. ఎస్.పి.కి ఫిర్యాదు చేస్తే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినా ఇప్పటికీ నిందుతులను అరెస్టు చేయలేదు. దాంతో వారి ఆగడాలకు అడ్డం లేకుండా పోయింది. జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినా పరిస్థితుల్లో మార్పులేదు.

ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన సర్పంచ్ తనకు రాజ్యాంగం కల్పించిన విధులకు ఆటంకం కలిగించకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తూ, దళితులపై వివక్ష చూపుతున్న వారిని సహించరాదు. వారిపై తగు చర్యలు తీసుకుని దళిత సర్పంచ్ ప్రజా ప్రతినిధిగా వ్యవహరించడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

నోట్ : ఈ లేఖ వెంట సర్పంచ్ జిల్లా కలెక్టర్‌కు వ్రాసిన లేఖను పంపుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి